ప్రజాశక్తి
మంగళవారం 23 డిసెంబర్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



రహదారి నిర్మించాలి : ఆవాజ్

ప్రజాశక్తి-నెల్లూరు
మండలంలోని బిసి కాలనీ నుంచి మామిడిపూడి వైపు వెళ్లే రహదారులను త్వరగా నిర్మించాలని కోరుతూ జిల్లా అధికారులకు ఆవాజ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. సోమవారం తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు జడ్‌పి సిఇఓ శ్రీధర్ ను కలిసి రహదారి సమస్యను వివరించి పరిష్కరం చేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్, జిల్లా కమిటీ సభ్యుడు షేక్ రియాజ్, ముత్తుకూరు మండల అధ్యక్షుడు షేక్ అక్బర్, కమిటీ సభ్యుడు అల్లాబక్షు, నగర కమిటీ సభ్యుడు షేక్ ఫయాజ్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న ఆవాజ్ నాయకులు

'ఉపాధి' హామీ చట్టాన్ని

యథాతథంగా అమలు చేయాల్సిందే..!

వామపక్షాలు, ప్రజా సంఘాల డిమాండ్ - నగరంలో భారీ ప్రదర్శన - కలెక్టరేట్ ఎదుట ధర్నా

కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు
మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలని వామపక్షాలు, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు మార్చి 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ 'అన్న పేరుతో అమలు చేసే ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ వామపక్షాలు, ప్రజా సంఘాల నాయకుల సంయుక్త ఆధ్వర్యంలో నగరంలో భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శన గాంధీబొమ్మ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించి అనంతరం ధర్నా చేపట్టారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ 2005లో యుపిఎ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో వామపక్ష పార్టీల ఒత్తిడిమేరకు ఈ చట్టాన్ని అమలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ పథకం అమలు చేయడం వల్ల జిల్లాలోని ఉదయగిరి, దుత్తలూరు, వింజమూరు తదితర గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది నిరుద్యోగులు సైతం ఉపాధి పొందుతున్నారన్నారు. అటువంటి పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం కుట్రపూరితంగా వ్యవహరిస్తుం దన్నారు. వామపక్షాలు, ప్రజలు ఈ మార్పును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మందబలంతో ఆ బిల్లును ఆమోదింప చేసుకున్నారన్నారు. గతంలో ఉపాధి హామీ పథకం అమలు చేసేందుకు అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్రం 10 శాతం నిధులు కేటాయిస్తుండేదని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు రాష్ట్రం 40 శాతం నిధులు కేటాయించేలా నిర్ణయం తీసుకుందన్నారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంపై అదనంగా రూ.2700 కోట్ల మేరకు ఆర్థిక భారం మోపుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలైన టిడిపి, జనసేన, వైసిపిలు బలపరచడాన్ని ప్రజలు గుర్తించి రాబోవు కాలంలో సరైన సమాధానం చెప్పాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక పథకం ప్రకారం పేదల నోరు కొట్టి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని, అందుకు కూటమి ప్రభుత్వం సహకరించడం సిగ్గు చేటన్నారు. స్విస్ బ్యాంకుల్లో దాచిన నల్ల ధనాన్ని బయటకు తీసుకొచ్చి దేశాభివృద్ధికి కృషి చేస్తామని, నిరుద్యోగ సమస్యను పరిష్కారం చూపిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని విస్మరించి కార్పొరేట్ శక్తుల ఆర్థిక ప్రయోజనాలకు పనిచేస్తుందని దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ నాయకులు రాంబాబు,సిపిఎంఎల్ నాయకులు లక్ష్మిరెడ్డి మాట్లాడారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశ స్వాతంత్య్రం కోసం పోరాటం చేసి మహాత్మగాంధీ పేరును మాయం చేయాలన్న ఆలోచనతో గాంధీజీని చంపిన గాడ్సే పేరును బిజెపి ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చే విధంగా పాలన సాగిస్తుందని విమర్శించారు. ఆ క్రమంలో మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సవరణ చేస్తున్నామని ప్రకటించి 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ 'అన్న పేరుతో అమలు చేసే ప్రయత్నం చేస్తుందని దుయ్యబట్టారు.కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వామపక్ష పార్టీలతోపాటు దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయన్నారు.ఈ పథకం అమలు చేసేందుకు అవసరమైన నిధుల కేటాయింపులో సైతం మార్పులు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంగయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.పుల్లయ్యసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు,సిపిఐ నాయకులు రామరాజు ,నాయకులు జి.నాగేశ్వరరావు, కత్తి శ్రీనివాసులు, ఎం.రాజ, షానవాజ్, బి.పి.నరసింహ, ఆజీజ్,పి.సూర్యనారాయణ,ఎ.శ్రీనివాసులురెడ్డి,ఎస్.రవణయ్య తదితరులు పాల్గొన్నారు.

నగరంలో భారీ ప్రదర్శన దృశ్యం

పథకాల అమలు పటిష్టం

ప్రజాశక్తి-నెల్లూరు
కేంద్ర ప్రభుత్వ అభివ ద్ధి, సంక్షేమ పథకాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై శాఖల వారీగా కలెక్టర్ సమీక్షించారు. డిఎఫ్ఒ మహబూబ్ బాషా, సిపిఒ నరసింహారావు, జడ్పీ సీఈఓ శ్రీధర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి సత్యవేణి, డీఈఓ బాలాజీ రావు, సమగ్ర శిక్ష పీవో వెంకటసుబ్బయ్య, డ్వామా పిడి గంగాభవాని, హౌసింగ్ పీడీ మహేష్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు
స్థానిక కలెక్టరేట్ ఆవరణలోని తిక్కన భవన్‌లో ఎపిఎస్‌పిడిసిఎల్ ఆధ్వర్యంలో రూపొందించిన కరెంట్ జనవరి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్, యాప్‌లను కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆవిష్కరించారు. శుక్రవారం తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఈ ఆవిష్కరణ చేశారు. జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ కె. రాఘవేంద్రం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బాల చంద్ర, శ్రీధర్, లక్ష్మీ నారాయణ,పరంధామయ్య, డిఇల్లీ, భాను నాయక్, డిఈఈ మునీంద్ర ఉన్నారు.

97.63శాతం పల్స్‌పోలియో..

ప్రజాశక్తి-నెల్లూరు
పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో జిల్లాలో మొదటి రెండు రోజులు కలిపి 97.63 శాతం పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. సుజాత తెలిపారు. సోమవారం జిల్లాలో రెండవ రోజు సోమవారం, 22-12-2025న జరిగిన ఇంటింటి పల్స్ పోలియో కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య అంగనవాడి సిబ్బంది 5,03,741 గృహాలను సందర్శించి, ఐదు సంవత్సరాల లోపు 4,461 మందికి పోలియో చుక్కలు వేశారన్నారు. మిగిలిన పిల్లలకు మంగళవారం వేస్తారన్నారు.

వెంకటాచలం సిహెచ్‌సికి అవార్డు : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు :నేషనల్ హెల్త్ సిస్టమ్స్ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ బాహ్య మూల్యాంకనంలో జిల్లాలోని వెంకటాచలం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 84.29 శాతం స్కోర్‌తో ఎన్‌క్యూఏఎస్ నాణ్యత ధ్రువీకరణ పొందినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మూల్యాంకనం ద్వారా ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సి బ ందం ప్రభుత్వా సుపత్రుల్లో రోగులకు అంది స్తున్న వైద్య సేవలు, సదుపాయాలు, మౌలిక వసతులు, పరిశుభ్రత, భద్రతా ప్రమా ణాలు, రోగి సంత ప్తి వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి ఎన్‌క్యూఏఎస్ గుర్తింపును ప్రకటించినట్టు చెప్పారు. వైద్యారోగ్య శాఖ వైద్యులు, అధికారులను

కలెక్టర్ హిమాన్షు శుక్లా

పోలీసులకు క్రమశిక్షణ ముఖ్యం :ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు
క్రమశిక్షణే పోలీస్ జీవితానికి పునాది, శిక్షణ కాలమే భవిష్యత్ సేవలకు బలమని ఎస్‌పి డాక్టరు అజిత వేజెండ్ల పేర్కొన్నారు. సోమవారం చెముడుగుంట ప్రాంతంలోని జిల్లా పోలీసు ఎస్‌సిటిపిసిలకు 9నెలల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణా కేంద్రానికి విశాఖపట్నం సిటీ నుండి 108 మంది, తిరుపతి సిటీ నుండి 68 మంది, మొత్తం 176 మంది ఎస్‌సిపిటిసిలకు 9 నెలల శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణా కేంద్రంలో ఇటీవల ఆధునికీకరించిన ఆఫీస్ రూమ్, బ్యారక్స్, ఇతర గదులను ప్రారంభించి, ట్రైనింగ్ పోలీస్ కానిస్టేబుళ్లకు మార్గదర్శనం చేశారు. ఇది జీవితంలో కీలక ఘట్టమని, పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికైనందుకు అందరికీ అభినందనలు తెలిపారు. అడిషినల్ ఎస్‌పి సిహెచ్ సౌజన్య, డిపిటిసి డిఎస్‌పి గిరిధర్, ఎస్‌బి డిఎస్‌పి శ్రీనివాసరావు, ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్, ఏఆర్ డిఎస్‌పి చంద్రమోహన్, హెచ్‌జి డిఎస్‌పి ఎన్.వి రమణ, ఏఒ చంద్రమౌళి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌పి

మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కందుకూరు :మున్సిపాలిటీ మస్టర్ పాయింట్ వద్ద సోమవారం మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ హెచ్ సునీల్ కుమార్ పాల్గొని మాట్లాడారు. డిసెంబరు 31 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖ పట్నంలో జరిగే సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్ ఎ గౌస్ కందుకూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు దాసరి శేషమ్మ ,వడ్డెముక్కల రవణమ్మ ,ఎద్దు కొండమ్మ ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు మండలంలోని మండలం సౌత్ ఆములూరు పాఠశాలలో సోమవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు జరిగాయి. హెచ్‌ఎం ఎస్. వరప్రసాద్ మాట్లా డుతూ క్రిస్మస్ సందేశ మించ్చారు. అనంతరం వీఆర్వో ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన నైబర్హుడ్ ఫెస్టివల్ లో భాగంగా విద్యార్థులందరికీ బహు మతులు అందజేశారు. పాఠశాల చైర్మన్ ఆర్. సువార్త, వైస్ చైర్మన్ వి. గిరిజ కుమారి, ఉపాధ్యాయులు కె.వసంత లక్ష్మి, కె. సునీత, సిఆర్‌ఎంటి అరుణ, శిల్ప ఉన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు :స్థానిక పామూరు రోడ్డులోని వైసిపి కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొని మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు పాస్టర్లను గుర్తించి గౌరవవేతనం అందిం చారన్నారు. కార్యక్రమానికి క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఉచ్చులూరి రవీంద్ర అధ్యక్షత వహించి మాట్లాడారు. తొలుత రెవరెండ్ జాకబ్ సందేశమిచ్చారు.. పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ ,క్రిస్టియన్ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు జంగిలి.ఇశ్రాయేలు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు చనమాల కోటేశ్వరరావు, ముస్లిం మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు షేక్ రహీం ,నాయకులుతోకల కొండయ్య,గేరా మనోహర్,గణేశంగంగిరెడ్డి,ముప్పవరపు కిషోర్, డాక్టర్ బద్దిపూడి జయరావు ఉన్నారు.

గణితశాస్త్ర దినోత్సవం

ఉలవపాడు : స్థానిక జి.వి.ఎస్.యం. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని గణిత శాస్త్ర విభాగాధిపతి డా. సి. మాణిక్యరావు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల డాక్టర్ జి లక్ష్మి సుధారాణి గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ గురించి వివరించారు.

కందుకూరు :పట్టణంలోని పామూరు రోడ్డులో ఉన్న బి.ఆర్. ఆక్స్ ఫర్డ్ ఐఐటి ఒలింపియాడ్ స్కూల్ లో గణిత దినోత్సవ వేడు కలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర్ రావు పాల్గొని మాట్లాడుతూ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని ఈ వేడు కలు జరుపుకోవడం సంతోషకర మన్నారు. డైరెక్టర్ జి.బాల భాస్కర్ రావు మాట్లాడారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ నరేంద్ర బాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

పల్స్‌పోలియో విజయవంతం

ప్రజాశక్తి-కందుకూరు :పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా కందుకూరు అర్బన్ రెండు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు గానూ పుట్టిన బిడ్డ దగ్గర నుంచి 5సంవత్సరము లోపల పిల్లలు 4587 మంది ఉన్నారు. 35 బూతులు ,1 ట్రాన్సిట్,7 హై రిస్క్ ఏరియాలు కు 2మొబైల్ టీములు ఏర్పాటు చేసి పోలియో చుక్కలు వేయడం జరిగిందని వైద్యాధికారులు సోమవారం వెల్లడించారు. ఆదివారం వేయిం చుకోనివారికి 22,23 తేదీల్లో ఇంటింటి సర్వే ద్వారా పోలియో చుక్కలు వేస్తారని అనీ వైద్యాధి కారులు బ్యూల గ్రేస్, . స్టెల్లా కారుణ్య, ఐ. పద్మావతి తెలిపారు.

సబ్ కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి-కందుకూరు :నూతన ఉపాధి హామి చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ సబ్ కలెక్టర్ ఆఫీసు వద్ద సోమవారం వామపక్షాల ఆధ్వర్యాన ధర్నా జరిగింది. ఈ పథకాన్ని నిర్వీర్య చేసెందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కుట్ర చేస్తుందని దీనిని ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. సిపిఎం నాయకులు ఎస్ఎ గౌస్,మున్వర్ సుల్తానా,డిఎం రాయుడు,ఎస్‌కె మల్లీక,పద్మ,సిపిఐ నాయకులు రావుల వెంకయ్య,బి సురేష్,వై అనందమోహన్,పి ఆది నారాయణ, ఉప్పటూరి మాధవరావు,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు నాంచార్లు ఉన్నారు.

ధర్నా చేస్తున్న నాయకులు

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు
ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణంలోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్ఓ విజయకుమార్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీధర్‌రెడ్డి,డి.పి.ఓ వసుమతి,డ్వామా పి.డి.గంగా భవాని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.

ఎస్‌పి కార్యాలయంలో..
చట్ట ప్రకారం విచారణ జరిపి న్యాయం చేస్తామని ఎస్‌పి డాక్టర్ అజిత వేజెండ్ల పేర్కొన్నారు. సోమవారం పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 143 ఫిర్యాదులు స్వీకరించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులతో ఫిర్యాదు దారులను మాట్లాడించి, వారికి తక్షణ ఉపశమనం కలిగేలా చర్యలు తీసుకున్నారు.

నెల్లూరు కార్పొరేషన్ :ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇన్‌ఛార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్, కమిషనర్ వై.ఓ నందన్ పాల్గొని అర్జీ దారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న వాటి పరిష్కారానికై ప్రజా సమస్యల పరిష్కార వేదికను సందర్శించాలని సూచించారు. నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ లు శేషగిరిరావు, రహంతు జానీ, పట్టణ ప్రణాళికా విభాగం సిటీ ప్లానర్ హిమబిందు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కనకాద్రి డిపిఆర్ఓ వాసు బాబు మేనేజర్ రాజేశ్వరి, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.డాక్టర్ దివ్యాస్ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసి దంత పరీక్షలను నిర్వహించారు.

గుడ్లూరు : భూమి సమస్యలకుసంబంధించి రీ సర్వేలో జరిగిన తప్పులు సరిచే యాలని గుడ్లూరు రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్‌కు అర్జీలు అందజేశారు. వాటికి పరిష్కారం చూస్తామని తహశీల్దార్ బాలకిషోర్ తెలిపారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

బ్రిడ్జి నిర్మాణానికి రూ. 2 కోట్లు

ప్రజాశక్తి-కందుకూరు : భారీ వర్షాలు కురిసినప్పుడల్లా గుడ్లూరు మండలంలోని చెమిడిదపాడు- పోట్లూరు మధ్య రాళ్ళవాగు ఉధృతంగా ప్రవహించడం, గుడ్లూరు - కావలి మధ్య రాకపోకలు నిలిచిపోవడం జరుగుతంఓది. ఈ సమస్య చాలా ఏళ్లనుంచి ఉంది. దీనికి శాశ్వత పరిష్కారంగా ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఉన్న నేలచప్టా స్థానంలో బ్రిడ్జిని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో రూ. 2 కోట్లు మంజూరయ్యాయి. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి.దీనిపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వైసిపి నాయకుడికి పరామర్శ

ఉలవపాడు: మండలంలోని కరేడు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు చినిగే శ్రీనివాసరావు కొన్ని రోజులు గా అనారోగ్యానికి గురైన నేపథ్యంలో సోమవారం వైయస్సార్ టీచర్స్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డి శ్రీనివా సరావు ఇంటికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు. ఆయన వెంట నల్లపరెడ్డి సుధాకర్ రెడ్డి, పీతా రామక ష?, గొల్ల పోతు నాంచార్లు, రామాల క ష?రెడ్డి, శరభ రెడ్డి, శివారెడ్డి, కోటేశ్వరరావు ఉన్నారు.

మామిడి పూత ఆలస్యం..

ప్రతికూల వాతావరణమే కారణం..

పూతలు లేని మామిడి తోటలు

ప్రజాశక్తి-కందుకూరు
వరుసగా రెండో సీజన్లో ప్రతికూల వాతావరణం మామిడిని వెంటాడుతోంది. మామిడి తోటల్లో పూతలు ఆలస్యం అవుతున్నాయి. జిల్లాలో సుమారు 23 వేల ఎకరాల్లో మామిడి తోటలో విస్తరించి ఉన్నాయి. వీటిలో 3 వంతుల తోటలు కందుకూరు నియోజ కవర్గంలోని ఉలవపాడు ,గుడ్లూరు, కందుకూరు మండలాల్లోనే ఉన్నాయి. ఈ తోటల్లో డిసెంబర్ -జనవరిలో పూతలు వస్తాయి. డిసెంబర్ మూడోవారం ముగుస్తున్నప్పటికీ ఈ సారి ఐదు శాతం తోటల్లో కూడా పూతల కనిపించడం లేదు. అక్కడక్కడ కొన్ని తోటల్లో నవంబర్‌లో పూతలు వచ్చినప్పటికీ డిసెంబర్‌లో కురిసిన వర్షం వల్ల అవి దెబ్బతిన్నాయి. భూమిలో తేమ అధికంగా ఉండటంతోనాటె ప్రతికూల వాతావరణం మామిడి పూతలను ఆలస్యం చేస్తుంది. నవంబర్‌తోపాటు పాటు డిసెంబర్ మొదటి వారంలో కురిసిన వర్షాల వల్ల మామిడి తోటల నేలల్లో తేమ అధికంగా ఉంది.రాత్రి ఉష్ణోగ్రతల మామిడి తోటలకు అనుకూలంగా లేవు. రాత్రి ఉష్ణోగ్రతలు 18 డిగ్రీల సెల్సియస్ కన్నా తక్కువగా ఉంటే పూతలు పుట్టమరిస్తాయి . ఇప్పుడు రాత్రి ఉష్ణోగ్రతలు 19 నుంచి 20 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉన్నాయి.. మామిడి పూతలు రావడానికి సూర్యకాంతి అవసరం. పగటి వేళల్లో ఎనిమిది గంటల పాటు సూర్య కాంతి ఉంటే పూతల త్వరగా వస్తాయి.అయితే ఇప్పుడు పగటి వేళల్లో కొన్ని గంటలపాటు ఆకాశం మబ్బులు కమ్ముకు ఉంటుంది. ఈ సమస్యకు తోడు 80 శాతం మామిడి తోటల్లో నవంబర్లో కొత్త చిగుళ్ళు వచ్చాయి. పూతల రావడానికి చిగుళ్ల వయసు మూడు నెలలు ఉండాలి. గత సీజన్లోనూ ఇలాగే మామిడి తోటలో పూతలు ఆలస్యంగా ఫిబ్రవరి నెలలో ఎక్కువగా వచ్చాయి. ఈసారి కూడా జనవరి నెలలోగానో ఫిబ్రవరి మొదటి వారంలోనూ మామిడి పూతలు ఎక్కువగా వచ్చే అవకాశం కనిపిస్తుంది. సంక్రాంతి పండుగ తర్వాత పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. ఉష్ణోగ్రతలు పెరిగిన సమ యంలో వచ్చిన పూతలపై సహజంగానే తామర పురుగులు దండెత్తుతాయి. తామర పురుగుల దాడి వల్ల మామిడి పూతలు దెబ్బతింటాయి. తామర పురుగు నివార ణకు పూర్తిస్థాయిలో క్రిమిసంహారక మందులు ఏమీ లేవు. ఓవైపు క్రిమిసం హారక మందులు పిచికారి చేస్తుంటే తామర పురుగులు మన వైపుకు వెళ్ళి పో తాయి. దీంతో మామిడి తోటలు పూతలు పూయడం చాలా తక్కువగా ఉంటుంది.

మామిడి తోటలో దెబ్బతిన్న పూతలు

మొగిలిచర్ల హెచ్‌ఎంకు అవార్డు

ప్రజాశక్తి లింగసముద్రం
తెలంగాణలోని వరంగల్ జిల్లా ఫోటో,వీడియోగ్రాఫర్స్ అసోసి యేషన్ స్వర్ణోత్సవాల సందర్భంగా జాతీయ స్థాయి ఫోటో పోటీలు నిర్వహించారు.దీనిలో ఆరువందలకు పైగా ఎంట్రీలు ఆహ్వానించారు.ఆ పోటీలలో మండలంలోని మొగిలిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సూర్య ప్రకాశ రావు లంబాడీల జీవన శైలి పై తీసిన చిత్రానికి లేట్ బిట్లా నారాయణ మెమోరియల్ అవార్డు బంగారు పతకాన్ని అందజేశారు. ఈనెల 21న హనుమకొండలో నిర్వహించిన స్వర్ణోత్సవ వేడుకలలో అందజేశారు. పలువురు ఉపాధ్యా యులు,మిత్రులు వారిని అభినందించారు.

పారిశుధ్య పనుల పర్యవేక్షణ

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా సోమవారం స్థానిక హరినాధపురం ఫ్లైఓవర్ ప్రాంతంలో పర్యటించారు. రాత్రి పూట స్వీపింగ్ మిషన్ల ద్వారా జరుగుతున్న రోడ్ల పరిశుభ్రత పనులను కమిషనర్ తనిఖీ చేశారు. రాత్రివేళలో వాహ నాలకు ఇబ్బంది లేకుండా ప్రణాళిక బద్ధంగా స్వీపింగ్ మిషన్లను నిర్వహించాలని, అన్ని ప్రాం తాలలోని రోడ్లను ఎండ్ టు ఎండ్ అత్యం త పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. 16వ డివిజన్ మిలీనియం సబ్ స్టేషన్ గుర్రాల మడుగు సంఘం ప్రాంతంలో పర్యటించారు. నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం,శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలపై నిర్లక్ష్యం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు తరచూ సంభవిస్తున్న విద్యుత్ ప్రమాదాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ట్రాన్స్ కో ఏఈపై గ్రామస్థులు సిపిఎం ప్రతినిధులతో కలసి సోమవారం గ్రీవెన్‌లో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. తోటపల్లిగూడూరు మండలం నరుకూ రులోని ఓ లేవుట్లో హెచ్.టి విద్యుత్ లైన్ తెగి రెండు పాడి గేదెలు మ త్యువాత పడ్డాయి. ఈ ఘటనతో వాటిపై ఆధారపడి కుటుంబాన్ని పోషిస్తున్న ఆ రైతు జీవనధారాన్ని కోల్పోవడం జరిగింది. ఈ నేపథ్యంలో బాధిత రైతు నష్ట పరిహారం కోసం విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న ఎలాంటి నష్టపరిహారం అందలేదు. అంతేకాకుండా అదే ప్రాంతంలో పలుమార్లు వైర్లు తెగిపడ్డాయిఈ ప్రమాదాల గురించి సిపిఎం ప్రతినిధులు ఏఈ ద ష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకోక పోవడమే కాకుండా దురుసుగా వ్యవహారిస్తున్నా రనికలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. సంబంధిత ఏఇ పెంచల ప్రతాప్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సిపిఎం నేతలు మారుబోయిన.రాజా, ఈపూరు లక్ష్మయ్య, బండి.శౌరి, ఇనమాల.కొండయ్య ఉన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎఐఒ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : ఎల్‌ఐసి ఏజెంట్ల యూనియన్ (సిఐటియు)ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా సోమవారం కందుకూరులో వేడుకలు నిర్వహించారు .యూనియన్ రాష్ట్ర కోశాధికారి బెజవాడ శివయ్య మాట్లాడుతూఎల్‌ఐసి ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఎఐఒ పోరాడుతుందన్నారు. జిఎస్‌టి రద్దు కోసం,భీమా సుగం నిలుపుదల కోసం పోరాటాలు చేసి విజయం సాధించామన్నారు. స్వీట్లు పంచారు. కందుకూరు బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శిలు బి ముధు,మం మల్లికార్జున రెడ్డి,కోశాధికారిచీదెళ్ళ పిచ్చెయ్య, నాయకులు రాజేశ్వరాచారి,శ్రీధర్,రమేష్ పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు
విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌ని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. కందుకూరు నియోజక వర్గన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపినందుకు ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో 200కోట్లకు పైగా అభివృద్ధి పనుల గురించి లోకేష్‌కి వివరించారు.ఆయన వెంట ఇంటూరి కుమారులు అవినాష్,సందీప్ ఉన్నారు.

లోకేష్‌ను కలిసిన ఎంఎల్ఎ 'ఇంటూరి'

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

ప్రజాశక్తి-కావలి: పట్టణంలో నివసించే అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి,గట్టి ఇళ్లు కట్టించి ఇవ్వాలని సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.అనంతరం ఆర్డీఓ. ఎం. వంశీ కృష్ణకు అర్జీ ఇచ్చారు. ఈ ధర్నాలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. మోహన్ రావు మాట్లాడుతూ పట్టణంలో చాలామంది పేదలు అద్దె ఇళ్లలో, లీజు ఇళ్లలో నివాసాలు ఉంటూ కూలి పనులు, చేతివృత్తులు, బేల్దారి పనులు చేసుకొని ఏ రోజుకు ఆ రోజు కుటుంబాలను పోషించుకుంటున్న అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి గట్టిళ్లు కట్టిస్తామని ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల అప్పుడు చెప్పిందన్నారు. అధికారంలోకి వచ్చి 18 నెలలైనా ఇ ప్పటికీ పేదవారికి ఒక్క సెంటు ఇంటి స్థలం కూడా ఇవ్వలేదన్నారు. పరిశ్రమలకు, పెట్టుబడిదారులకు వేల ఎకరాలను కట్టబెడుతుందని, పేదవాళ్లకు మాత్రం ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి కనపడటం లేదన్నారు. ఎన్నికల వాగ్దానాలు అన్నిటిని ఈ ప్రభుత్వం అమలు చేయాలని, ప్రతి పేదవానికి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ పట్టణంలో టిడ్కో అపార్ట్మెంట్ ఇల్లు ఇంకా వందలాది మంది లబ్ది దారులకు ఇళ్ల ఇవ్వాల్సి ఉందన్నారు. రక రకాల కారణాలు చూపి పేదలను అధికారులు తిప్పుకుంటున్నారని ఆ ఇళ్ల చుట్టూ రక్షణ గోడ లేదన్నారు. టిడ్కో అపార్ట్మెంట్ ఇళ్లను పూర్తిగా లబ్ధిదారులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇళ్లస్థలాలు, ప్రజల సమస్యలు పరిష్కారం కోసం సిపిఎం పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, బి క కృష్ణయ్య, జి.మధు, సిఐటియు నాయకులు పి.తిరుపాలు, ప్రజా సంఘాల నాయకులు ఎం. రమణయ్య, పి మధు, ఎస్కె అమీర్ బాషా, మహిళా నాయకులు ఎం శైలజ, సిహెచ్ సుశీల, ఎస్.కె షబీర్ తోపాటు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా నలందలో సైన్స్ ఫెయిర్

ప్రజాశక్తి-కావలి: పట్టణం గాయత్రి నగర్‌లోని నలంద (సి.బి. ఎస్.ఇ.) హైస్కూల్‌లో నేషనల్ మాథమేటిక్స్ డే సందర్భంగా సోమవారం నిర్వహించిన ఇన్స్‌పైర్ – 2025 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి ప్రతినిధులు పాల్గొన్నారు. ఆయన విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్ ప్రాజెక్ట్ వర్క్‌ను ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు తయారు చేసిన వివిధ సైన్స్ నమూనాలను, పరిశోధనాత్మక ప్రాజెక్టులను శ్రద్ధగా పరిశీలించారు. ఈసందర్భంగాపాఠశాల కరెస్పాండెంట్ ఎండి. మజహర్ మాట్లాడుతూ, సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ, వారికి సహకరించినఉపాధ్యాయులకు వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

అతివేగం ప్రమాదకరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: అతివేగంతో వాహనాలు నడపడంతోనే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఆత్మకూరు ఎస్ఐ జిలాని అన్నారు. సోమవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరు– ముంబై జాతీయ రహదారి నెల్లూరు పాలెం సెంటర్ వద్ద నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై ఉన్న వాహనాలను తీయించారు. ఈ రహదారి వద్ద నిత్యం వందలాది వాహనాలు తిరుగుతూ రద్దీగా ఉంటుందని ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు రోడ్లపై

వాహనాలు పెట్టకూడదని అతివేగంగా వచ్చే వాహనాలు ఈ వాహనాల వల్ల ప్రమాదాలు జరగవచ్చని వాహనదారులకు సూచించారు..ప్రతి ఒక్కరూ వాహనాలను అతివేగంగా నడపకూడదని తెలియజేశారు..

యూరియా సరఫరాపై పర్యవేక్షణ

ప్రజాశక్తి-కోవూరు: మండల పరిధిలో ఈ సీజన్‌లో సుమారు 8 వేల ఎకరాల్లో వరి సాగుకు రైతులు వరినాట్లు వేసినట్లు వ్యవసాయ సంచాలకులు అనిత తెలిఇప్పటికే 7 వేల ఎకరాల్లో వరి నాట్లు పూర్తయ్యాయి అని పేర్కొన్నారు.రైతులకు అవసరమైన యూరియాను ఇప్పటివరకు 700 మెట్రిక్ టన్నుల మేరకు కల్పించినట్లు తెలిపారు. వచ్చిన యూరియాను ఆర్.ఎస్.కేలు, సహకార సొసైటీలు, డీలర్ల ద్వారా రైతులకు అందిస్తున్నామని చెప్పారు. యూరియా పంపిణీ సక్రమంగా జరుగుతోందా అనే విషయాన్ని తెలుసుకునేందుకు ఫర్టిలైజర్ షాపుల తనిఖీలు కూడా నిర్వహించామని తెలిపారు. అన్ని చర్యలు తీసుకుంటున్నామని వ్యవసాయ సంచాలకులు అనిత స్పష్టం చేశారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి కోవూరు : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) కోవూరు శాఖ ఆధ్వర్యంలో కోవూరు పట్టణంలోని పచ్చిపాల రామనాథమ్మ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు ఎస్.ఎస్.సి పరీక్షల కోసం ఉచిత స్టడీ మెటీరియల్‌ను అంద జేశారు.ఈ కార్యక్రమానికి డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థి నులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి విద్యార్థులు ఎంతో అద ష్టవంతులని, విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో యుటిఎఫ్ వంటి ఉపాధ్యాయ సంఘాలు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయమని అన్నారు.

మెటీరిల్ అందజేస్తున్న దృశ్యం

ప్లాస్టిక్ నష్టాలపై అవగాహన

ప్రజాశక్తి-కావలి: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కలుగోళమ్మ పేట , 8 వ వార్డు లోని మున్సిపల్ ఉన్నత పాఠ శాలలో భావిపౌరులైన విద్యార్థులకు"నిత్య జీవితంలోప్లాస్టిక్.వాడకం–ముఖ్యంగా సింగల్ యూజ్డ్ ప్లాస్టిక్స్ " గురించి అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించడం జరిగింది. సభకు జిల్లా జనవిజ్ఞాన వేదిక ఉపా ధ్యక్షులు ,పి. జానకిరామ్ అధ్యక్షత వహించారు. ప్రజలకోసం , ప్రగతి కోసం పనిచేసే జనవిజ్ఞాన వేదిక విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి శాస్త్రీయ దృక్పథం అవసరం అనేఉద్దేశంతో పలుకార్యక్రమాలు నిర్వహిస్తున్నదన్నారు. జేవీవీ పట్టణ ఉపాధ్య క్షురాలు సి. శారదమాట్లాడు తూ ప్రపంచంలో అందరికీ అమ్మ అయిన భూమిని , నీటినీ, వాతావ రణాన్ని సర్వనాశనం చేస్తున్న ప్లాస్టిక్స్- ముఖ్యంగా ఒకే ఒకసారి ఉపయోగించి పారేస్తున్న ప్లాస్టిక్ వస్తువు లు , కవర్లు భూమిలో కలిసిపోవని, భూమిని కోతకు గురి చేస్తున్నాయని , పీల్చే గాలి, తాగే నీరు , తినే ఆహారం నివసించే పరిసరాలు అన్నిటినీ ప్లాస్టిక్ వస్తువులు , కవర్లు కలుషితం చేస్తున్నాయన్నారు.,పురపాలక సంఘ రోటరీ ఇన్నర్ వీల్ సెక్రటరీ బి. రజని,సచివాలయ సెక్రటరీ లైన , రంగనాయకులు , సుశాంత్ , ' స్వఛాంధ్ర – స్వర్ణాంధ్ర ' నిర్మాణంలో భాగంగా ప్రతి పట్టణంలో చేస్తున్నవ్యర్థాల తొలగింపు. చెత్త నుండి ఎరువుతయారీ గురించి అవగాహన కల్పించారు. పట్టణ ఇఎస్టీ నిపుణులు , డా . విజయ భాస్కర్ ఆరోగ్య సంబంధిత అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి, జి. హరనాథ్, కోశాధికారి టీ . సుబ్బరామశర్మ , కార్యవర్గ సభ్యులు, జమీర్ ,ఎంవీఎన్ ప్రసాదరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల కడుపు కొట్టే పథకాన్ని రద్దు చేయాలి


బుచ్చిరెడ్డిపాలెంలో

కొడవలూరులో


కోవూరులో


విడవలూరులో

అనంతసాగరంలో

నెల్లూరు రూరల్‌లో

ముత్తుకూరులో

నెల్లూరులో దళితుల ఆధ్వర్యంలో

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

పేదల కడుపు కొట్టే వీబీ జీ రాంజీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలనీ సిపిఎం నాయకులు, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నివారించి వారికి ఉపాధి కల్పించేందుకు 2005 సంవత్సరంలో అప్పటి యుపిఎ 1ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వల్ల దేశంలో కొట్లాది మంది పేదలకు అండగా నిలిచింది. కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం నేడు మరింతగా దిగజారి పేదలకు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో వ్యకాస జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున, వ్యకాస మండల అధ్యక్షులు తంబి రమణయ్య, రైతు సంఘం నాయకులు పోతంశెట్టి శ్రీని వాసులు, షేక్ జానీ బాషా, కందికట్లు వెంకట రమణయ్య, సిఐటియు నాయకులు మాల్యాద్రి కి మున్నా, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు :పార్లమెంట్లో ఎంజిఎన్ఆర్ఇజిఎ చట్టాన్ని రద్దుచేసి విబిజి రాంజీ చట్టాన్ని తేవడానికి నిరసిస్తూ సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, మండల కార్యదర్శి పి.జనార్ధన్ మాట్లాడుతూ2005లో మహాత్మా గాంధీ పేరుతో వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో కోట్ల మందికి హామీ లేకుండా గ్యారెంటీ అనే అంశాన్ని కాలరాసి జాతిపిత మహాత్మా గాంధీ పేరు స్థానంలో విభి జి రాంజీ పేరుతో తెచ్చిన నూతన చట్టం వల్ల 20 కోట్ల మంది గ్రామీణ పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. 2005 ఉపాధి హామీ చట్టం అమలు జరిగిన చోట గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనతో పాటు, సామాజిక న్యాయం, ఆర్థిక స్వాతంత్రం తోపాటు భూస్వామ్య వర్గాలతో బేరమాడే శక్తి పేదలకు కల్పించిందన్నారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ సభ్యులు అట్లా అనిల్, శ్రీపతి వెంకయ్య, పాద ర్తి. మస్తానయ్య, మరి మరి మేసి. కామాక్షయ్య, శ్రీపతి వెంకయ్య, శ్రీపతి వెంకట శేషయ్య, నజీరాషా. సుభాన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట: ఉపాది హామీ పథకం అవినీతిమయం అవుతుందని, దానిని రద్దు చేయడం అన్యాయం అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. సోమవాదరం గ్రీవెన్స్‌డే సందర్భంగా బోగోలు తహశీల్దార్ కార్యా లయం ముందు దళిత సంఘర్షణ సమితి ఆధ్వ ర్యంలో ధర్నా నిర్వహించారు. తహశీల్దార్ వి శ్రీనివాసులురెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈసం దర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడారు. కార్య క్రమంలో ఆత్మకూరి మోహన్‌రావు, ప్రసాద్, నూనె వెంకయ్య, శ్రీనివాసులు దుగ్గిరాల పద్మమ్మ, చంద్రబాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు: ఉపాధి పనులను పాత పద్ధతినే కొనసాగించాలని మండల ఎంపీడీవో నగేష్ కుమారి కి సోమవారం గ్రీవెన్స్ లో సిపిఎం నాయకులు వినతిపత్రం అందించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుళ్లూరు గోపాల్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం గ్రామీణ ప్రాంత పేదలకు పనిని కల్పిస్తూ 2005 వ సంవత్సరం నుంచి గ్రామీణ ప్రాంతంలోని పేదలకు జీవనోపాధిని కల్పిస్తూ వారి జీవితాలలో వెలుగును నింపుతూ వారి ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుస్తున్నది. అలాంటి పేదలకు ఉపయోగకరమైన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసేందుకు కుట్ర పన్నిందన్నారు.కార్యక్రమంలో సిపిఎం కమిటీ సభ్యులు, మండలంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముత్తుకూరు: తహశీల్దార్ స్వప్నకు వినతిపత్రం సమర్పించారు.సిపిఎం మండల కార్యదర్శి గడ్డం అంకయ్య, వ్యకాసం మండల కార్యదర్శి నక్కా శ్యాం ప్రసాద్, వ్యకాసం జిల్లా ఉపాధ్యక్షులు నక్కా రాధయ్యలు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నివారించి వారికి ఉపాధి కల్పించేందుకు 2005 సంవత్సరంలో అప్పటి యుపిఎ 1ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వల్ల దేశంలో కొట్లాది మంది పేదలకు అండగా నిలిచింది. కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం నేడు మరింతగా దిగజారి పేదలకు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం సిగ్గుచేటన్నారు. నూతనంగా తెచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేసి పాత చట్టాని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో దుంపల ఏడ కొండలు, బ్రహ్మదేవి మోహన్‌రావు,పెద్దపూడి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విబిజి రాంజీ స్కీంను రద్దు చేసి పాత చట్టాని అమలుచేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ 2004సంవత్సరం కమ్యూనిస్టుల ఎంపిలపై ఆధారపడి ఏర్పడిన కేంద్రంలో యుపిఎ ప్రభుత్వం మీద కమ్యూనిస్టులు తీవ్రమైన వత్తిడి చేసి గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికుల కోసం కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు వేము పెంచలయ్య, గాడి సుధాకర్, ఉప్పల పాడు మస్తాన్, సత్తార్, నరసింహులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు: మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో తీసుకువచ్చిన సవరణలను వెంటనే రద్దు చేసి, ఉపాధి పనులను పాత విధానంలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నేతలు కోవూరు మండల తహశీల్దార్‌కు సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గండవరపు శేషయ్య మాట్లాడుతూ, 2005 నుంచి గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ఉపాధిని కల్పిస్తూ వారి జీవన స్థాయిని మెరుగుపరుస్తున్న ఉపాధి హామీ పథకం లక్షలాది కుటుంబాలకు ఆధారమైందన్నారు. .కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గండవరపు బుజ్జయ్య, ఎస్కె బాబు, పెద్దన్న, హరి, బాబు, జానకిరాము, విజయ్ కుమార్, గోవర్ధన్, శ్రీనివాసులు, రత్నమ్మ, సుబ్బారావు, ఏజ్దాని, మోహన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు.: పేదల కడుపు కొట్టే వీబీ జీ రాంజీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలనీ సిపిఎం నాయకులు గోనె దయాకర్ డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నివారించి వారికి ఉపాధి కల్పించేందుకు 2005 సం లో అప్పటి యుపిఎ 1ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వల్ల దేశంలో కొట్లాది మంది పేదలకు అండగా నిలిచింది. కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం నేడు మరింతగా దిగజారి పేదలకు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం సిగ్గుచేటన్నారు. చివరికి జాతిపిత మహాత్మ గాంధీ పేరుని కూడా తొలిగించడం దారుణం అన్నారు. ఇంతా జరుగుతున్న మన రాష్ట్రంలోని అధికార టీడీపీ ప్రతిపక్ష వైసీపీ పార్టీల అధినేతలు చంద్రబాబు, జగన్ లు నోరు మెదపకపోవడం సిగ్గుచేటని తీవ్రంగా మండిపడ్డారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి షేక్ మాబాషా, సిఐటియు నాయకులు నరసింహ, ప్రజానాట్యమండలి నాయకులు కాకి యానాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కావలి విశ్వోదయలో

పలుచోట్ల గణిత దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కావలి: డిసెంబర్ 22 న రామానుజం పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎన్ .డి. చౌదరి అధ్యక్షతన ఆదివారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కావలి మండల విద్యాశాఖ అధికారి బండిగోవిందయ్య పాల్గొని, మాట్లాడారు. పేదరికం నుండి వచ్చి భారతదేశాన్ని గణిత విజ్ఞానంలో ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన గణిత మేధావి శ్రీ శ్రీనివాస రామానుజన్ను స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలని, తాను జీవించినంత కాలం తన జీవితాన్ని గణిత పరిజ్ఞానాభివృద్ధికి అంకితం చేశారన్నారు. పట్టుదల కృషితో తన జీవితాన్ని అంకితం చేసిన గణిత మేధావి అని కొనియాడారు. వారి జీవిత విశేషాలు వివరిస్తూ ప్రపంచాన్ని గణిత విజ్ఞానంలో భారత దేశం వైపు చూసేలా చేసిన మహనీయుడిని గుర్తించుకుని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలియజేశారు.అనంతరం పదవ తరగతి 100 డేస్ యాక్షన్ ప్లాన్ ప్రోగ్రాం పని తీరును పరిశీలించి, తగిన సలహాలు సూచనలలు ఇచ్చారు..మధ్యాహ్న భోజన పథకం పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీసాయిలో :""భారతీయ గణిత దినోత్సవం"" అవగాహన సదస్సును సోమవారం శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ సెమినార్ హాల్ లో ఘనంగా కరస్పాండెంట్ అయ్యల రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ, భారత దేశం గర్వించదగినదిగా 20 వ శతాబ్దం లో గణిత అపర మేధావిగాశ్రీనివాసరామాను జన్ అయ్యంగార్ ప్రపంచ దేశాలకు చాటిచెప్పారని తెలిపారు..

ప్రజాశక్తి-దగదర్తి: మండల పరిధిలోని తురిమెర్ల ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రామానుజన్ జీవిత విశేషాలను తెలిపారు. పాఠశాల గణిత ఉపాధ్యాయుని పద్మ విద్యార్థులుచే గణిత నమూనాలను ప్రదర్శింప చేశారు. పోటీ లలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతు లను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయలు వంశీ చరణ్, కిరణ్ కుమార్, ప్రసాద్, శ్రీనివాసులు, హాజరతయ్య, శశికళ పాల్గొన్నారు.

నెల్లూరు: స్థానిక ఆదర్శ పాఠశాల నందు జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా పలు సాంస్క తి కార్యక్రమాలు, క్విజ్ పోటీలు, ఇంద్రజాలం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపల్ కె. శ్రీదీపు, ఐది పద్మనాభం తదితరులు ఇంద్రజాలకులు విద్యార్థినీ, విద్యార్థులను మంత్రముగ్ధులు చేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : గణితశాస్త్రంలో ఘనుడు శ్రీనివాస రామానుజన్ అని ఆత్మకూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు జి.నరసింహారావు పేర్కొన్నారు. డిసెంబర్ 22 వ తేదీ శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం జరిగింది. ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన కృషిని కొనియాడారు. అనంతరం గణిత శాస్త్ర ఉపాధ్యాయులు జి నరసింహారావు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ బ్రిటీష్ పరిపాలనా కాలంలో భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త. 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు యు.వి.ప్రసాద్, అరుణమ్మ, షబ్బీర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు: జిల్లాలోని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాల గీతాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో సోమవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. కళాశాల సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగం, ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో భారతీయ గణిత శాస్త్రవేత్త ఎస్. రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రజాశక్తి-అనంతసాగరం: గణితం అన్ని శాస్త్రాలకు తల్లి వంటిదని, గణిత శాస్త్రం లేకుండా ప్రపంచం ఏ రంగంలోనూ ముందంజ వేయలేదని, దైనందిన సమస్యల పరిష్కారానికి గణితం ఎంతో ఉపయోగ పడుతుందని,గ్రంథ బాండా గారి నారాయణ పేర్కొన్నారు. సోమవారం 13వ జాతీయ గణిత దినోత్సవం అని పురస్కరించుకొని ప్రముఖ భారతీయ గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ప్రజాశక్తి-కావలి.: గురువుల ప్రేరణతోనే విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను నిర్ధారించుకుంటారని, తానూ గురువుల ప్రభావంతోనే ఈ స్థాయికి చేరుకున్నానని విక్రమ సింహపురి యూనివర్సిటీ కావలి పీజీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. చిలుమూరు శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కాలేజీలో ఫుడ్ ఫెస్టివల్‌తో పాటు మ్యూజిక్ 'షో' ఉత్సాహ భరితంగా నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వివిధ రకాల వంటకాలు సంద ర్శకులను ఆకట్టుకుని నోరూరించాయి. కాలేజీ ప్రాంగణమంతా పండుగ వాతావరణంతో కళకళ లాడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ శ్రీనివాసరావు హాజరయ్యారు. ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన ఆయన, విద్యార్థులు సిద్ధం చేసిన వంటకాలను పరిశీలించి రుచి చూశారు. వంటకాలు అత్యంత అద్భుతంగా ఉన్నాయని కొనియాడుతూ, విద్యార్థుల సృజనాత్మ కతను అభినందించారు. కార్యక్రమాన్ని చక్కగా నిర్వహి ంచిన ఎమ్మెస్సార్ డిగ్రీ కాలేజీ యాజ మాన్యం, ప్రిన్సిపల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి ఆయన ప్రత్యేక అభినం దనలు తెలిపారు.విద్యార్థులు ఎంతో ఆసక్తితో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ప్రశంసించారు. ఈ ఫుడ్ ఫెస్టివల్, మ్యూజిక్ షోలో కాలేజీ ప్రిన్సిపల్ తల్లపనేని ఉమ, అధ్యా పకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సెల్‌ఫోన్లు పంపిణీ

ప్రజాశక్తి-వింజమూరు: అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 5జి సెల్ ఫోన్ లను అంగన్వాడీ కార్యకర్తలకు ఉచితంగా అందజేస్తుందని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. సోమవారం వింజమూరులోని టిడిపి ప్రధాన కార్యాలయంలో నియోజకవర్గంలోని 462 అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సెల్‌ఫోన్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి విలువైన ఫైవ్ జి సెల్‌ఫోన్లను అందజేసిందని తెలిపారు. ఉపయో గించి ప్రభుత్వానికి చిన్నా రులకు తల్లిదండ్రులకు నిలవాలని తెలియజేశారు. కార్యకర్తలకు అండగా ఉంటానని అధైర్య పడకుండా ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి, నారాలోకేష్ సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో వింజమూరు సిడిపిఒ పద్మజాకుమారి, అడిషనల్ సిడిపిఒ సబ్రీస్త, ఉదయగిరి సిడిపిఒ పుణ్యవతి, మండల కన్వీనర్ నర్సారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహిళపై దాడికి యత్నం

ప్రజాశక్తి-కోవూరు: మండలంలోని పోతిరెడ్డిపాలెం వారధి సెంటర్‌లోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఓ మహిళపై అఘాయిత్యానికి ప్రయత్నించిన ఘటన కలకలం రేపింది. బంధువుల వద్ద పని చేస్తున్న అశోక్ అనే వ్యక్తి, మహిళను నీళ్ల తెమ్మని చెప్పి ఆమె ఇంట్లోకి వెళ్లినట్లు సమాచారం. అనంతరం వెనుక నుంచి వెళ్లి ఆమె గొంతు పట్టుకొని అఘాయిత్యానికి పాల్పడేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో లావణ్య గట్టిగా అరవడంతో నిందితుడు అశోక్ అక్కడి నుంచి పరారైనట్లు తెలుస్తోంది.ఈ ఘటన సమయంలో మహిళ భర్త స్వామి మాల వేసుకొని శబరిమల యాత్రకు వెళ్లడంతో ఇంట్లో ఎవరూ లేని పరిస్థితి నెలకొన్నట్లు బాధితురాలు తెలిపింది. ఘటనలో ఎలాంటి అఘాయిత్యం గానీ, దొంగతనం గానీ జరగలేదని పోలీసులు స్పష్టం చేశారు.సమాచారం అందుకున్న వెంటనే కోవూరు ఎస్ఐ ముత్యాలరావు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. బాధితురాలి వాంగ్మూలం నమోదు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు పేర్కొన్నారు.

నేడు గ్రామ సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి-కోవూరు: గ్రామాలలో నెలకొన్న రెవెన్యూ, ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో కలెక్టర్, హిమాన్షు శుక్ల ఆదేశాల మేరకు "వన్ మంత్ వన్ విలేజ్" అనే నూతన బృహత్తర కార్యక్రమాన్ని డిసెంబర్ 2025 నెల నుండి అమలు చేయ నున్నట్లు తహశీల్దార్ సుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం కింద ప్రతి గ్రామాన్ని నెలలో నాలుగు పర్యాయాలు అధికారులు సంద ర్శించి, ఆయా గ్రామాలలో ఉన్న అన్ని రెవిన్యూ సమస్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. రైతుల నుండి భూ సంబంధిత దరఖాస్తులను స్వీకరించి, వాటికి త్వరితగతిన శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రైతుల ముంగిటకే పాలనా యంత్రాంగాన్ని తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.ఈ షెడ్యూల్‌లో భాగంగా కోవూరు మండలంలో మొదటి గ్రామంగా గంగవరం గ్రామాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ మేరకు డిసెంబర్ 23న మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు గంగవరం గ్రామంలో అధికారుల ఆధ్వర్యంలో మూడవ గ్రామ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.దరఖాస్తులను పరి శీలించి, సమస్యలను నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.మండలానికి చెందిన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

బాధ్యతలను నిర్వర్తిస్తాం

ప్రజాశక్తి-జలదంకి: ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తమపై ఉంచిన బాధ్యతలను నిర్వర్తిస్తామని తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు మునగాల తిరుమలరెడ్డి, జాజుల శివరామయ్యలు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమరావతిలోని టిడిపి ప్రధాన కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ శిక్షణ తరగతులకు వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకి పదవులు వచ్చేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కాకర్లకు ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో పార్టీ పటిష్టతకు అహర్నిశలు శ్రమిస్తామని తెలిపారు. పదవి అంటే అలంకారప్రాయంగా మోసే బరువు కాదని ప్రజా సంక్షేమం కోసం పాటుపడే బాధ్యతని వారు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

రెడ్ క్రాస్‌కు హెపటైటీస్ వాక్సిన్

ప్రజాశక్తి- కావలి: రెడ్ క్రాస్ కు కామెర్ల వ్యాధిని నిరోదించే హెపటైటీస్ వ్యాక్సిన్ సమకూర్చుతానని, దానిని సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో చదువు కునే విద్యార్థులకు వేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు, సాంస్కృతిక అకాడమీ చైర్మన్ ఆర్డీ విల్సన్ కోరారు. సోమవారం అయన కావలి రెడ్ క్రాస్ ను సందర్శించి, అక్కడ నిర్వహించే సేవల గురించి రెడ్ క్రాస్ ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్.డి. శ్రీహరిరావు ఆహ్వానం మేరకు విజయవాడలోని ఏపీ రెడ్ క్రాస్ ప్రధాన కేంద్రాన్ని సందర్శించానని రాష్ట్ర రెడ్ క్రాస్.చైర్మన్. వై.డి.రామారావు, వైస్ చైర్మన్ పి.రామచం ద్రరాజు కావలి రెడ్ క్రాస్ సేవలను ప్రశంసించారని అన్నారు. తనవంతుగా కావలి రెడ్ క్రాస్ కు సహకరిస్తానని అన్నారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిసత్యకుమార్ యాదవ్ తో మాట్లాడి ప్రభుత్వ పరంగా కొన్ని సదుపాయాలు అందే విధంగా ప్రయత్నిస్తానన్నారు. రెడ్ క్రాస్ ప్రతినిధులు, సిబ్బంది ఆర్డీ విల్సన్ ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారపరెడ్డి, పాలకమండలి సభ్యులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, బెజవాడ ప్రసన్నకుమార్, జనిగర్ల మనోహర్, కంచర్ల మురళీకృష్ణ నాయుడు, కె బ్రహ్మానందం, అంచిపాకు కమల, మందా కిరణ్ కుమార్, జలదంకి ఎంపిటిసి కె మాధవరావు యాదవ్. తదితరులు పాల్గొన్నారు.

తుమ్మల చంద్రారెడ్డికి మాతృవియోగం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి తల్లి తుమ్మల లక్ష్మమ్మ (85) గత వారం రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతూ సోమవారం మృతి చెందారు. మున్సిపల్ పరిధిలోని పలు వురు ప్రముఖులు, అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు ఆమె పార్థీవ దేహానికి నివాళులర్పించి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో టిడిపి రూరల్ మండల అధ్యక్షులు సుంకర పెంచలయ్య చౌదరి , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుజ్జి రెడ్డి , జిల్లా ప్రభుత్వ వైద్యశాల అభివ ద్ధి సొసైటీ సభ్యుడు శ్రీరాములు, మట్లి సురేందర్ రెడ్డి, పలువురు ప్రముఖులు ఉన్నారు.

బిపిఎస్ షాపు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి.: పట్టణంలో అతి పెద్ద ఐస్‌క్రీమ్, స్వీట్స్,బేకరీని నూతన భవనంలో రూపొందించిన బీపీఎస్ దుకాణాన్ని పున: ప్రారంభ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి సోమవారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి బెజవాడ ప్రకాష్ రావు దంపతులు,పార్టీనాయకులు ఘన స్వాగతం పలికారు.

డాక్యుమెంటు పోయినది

నెల్లూరు బిట్-1, సర్వే నెం.1905, నెం.709 రు ప్లాటు, విస్తీర్ణం 33 1/3 అం॥లు స్థలము యేగెతిల సుందరయ్య, తండ్రి నాగూరయ్య, ఎ.సి.నగర్, నెల్లూరు నగరం అను నా పేర నెం.4510/1997 రు గల విక్రయ పత్రం ప్రమాదవశాత్తు తేది: 18-01-2009 దిన ఎం.మాల్యాద్రి గారి ఇంట్లో కాలిబూడిదైంది. అని నెల్లూరు నగరం, బాలాజీనగర్ పోలీస్ స్టేషన్‌లో తే 20-01-2009 దిన విచారణలో నిర్ధారించబడింది.